క్లుప్తంగా

విజయగణపతికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. స్వామివారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు.

శక్తిపథ ఆంజనేయస్వామికి పూజలు


పూజలందుకున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలోని జగన్నాథ స్వామి ఆలయంలో వేంచేసిన శక్తి పథ ఆంజనేయ స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అర్చకులు పూజలు చేయగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం


సత్కారం పొందిన ఉపాధ్యాయులు

జి.సిగడాం: నాగులవలస యూపీ పాఠశాలలో పని చేసి వివిధ పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ప్రస్తుతం సిబ్బంది మంగళవారం ఘనంగా సత్కరించారు. బదిలీపై వెళ్లిన వారిలో ప్రధానోపాధ్యాయుడు బొడ్డేపల్లి రమణమూర్తి, ఎస్.పార్వతి, గేదెల రవి, బి.త్రినాథరావు ఉన్నారు. వీరిని దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. హెచ్ఎంగా రమణమూర్తి ఉన్న సమయంలో పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని ప్రధానోపాధ్యాయురాలు ఎస్.ధనలక్ష్మి కొనియాడారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.సత్యంనాయుడు, జె.ఎస్.రాజు, పి.పద్మ, పి కోటేశ్వరరావు, కె.కల్పన ఉన్నారు.

కొబ్బరి చెక్కలు వేలం రేపు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాత బ్రిడ్జిరోడ్డులో ఉన్న కనకదుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి భక్తులు సమర్పించే కొబ్బరి చెక్కలను గురువారం వేలం వేయనున్నారు. ఈ విషయాన్ని ఆలయ ఈవో శ్యామలరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 11వ తేదీ నుంచి 2025 ఆగస్టు పదో తేదీ వరకు రెండేళ్లకు వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనే పాటదారులు ముందుగా రూ. పదివేలు దరావత్తు చెల్లించాలన్నారు. పాట ఖరారు అయిన వెంటనే మొత్తం సొమ్ము చెల్లించి రసీదు పొందాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం కార్యాలయం పనిచేయు వేళలో సంప్రదించాలన్నారు.

బృందావనంలో అష్టమి వేడుకలు


భక్తిసంగీత విభావరి నిర్వహిస్తున్న దృశ్యం

గార: జొన్నలపాడు కాలనీ సమీపంలోని బృందావనంలో బహుళ అష్టమి సందర్భంగా మంగళవారం శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు జరిగాయి. చౌదరి దుర్గారావు దంపతులు తొలి పూజలు చేయగా పలువురు భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్దానానికి చెందిన బృందావనం మెలోడీస్ వారిచే భక్తిసంగీత విభావరి జరిగింది. తంగుడు రమణయ్య, జాడుపల్లి శ్రీనివాసరావు, సింహాద్రి శ్రీనివాసరావులు భక్తిగీతాలు ఆలపించారు. కార్యక్రమలలో కోన రమేష్, మెట్ట విజయకుమార్, చౌదరి శ్రీనివాస్, బలివాడ ఉపేంద్ర పాల్గొన్నారు.

నేడు యూనిఫాం సివిల్ కోడ్‌పై సెమినార్

ఎచ్చెర్ల క్యాంపస్: యూనిఫాం సివిల్ కోడ్ అంశంపై బుధవారం సెమినార్ నిర్వహించనున్నట్లు శ్రీకాకుళం పట్టణానికి చెందిన గిరిమెల్ల విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు వీజీకే మూర్తి మంగళవారం తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం సెమినార్ హాల్లో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ, వర్సిటీ అధికారులు పాల్గొంటారన్నారు.

ఓటర్ల సర్వే వేగవంతం

● ఓటర్ల నమోదు అధికారి మురళీకృష్ణ


సమావేశంలో ఎస్‌డీసీ మురళీకృష్ణ తదితరులు

రణస్థలం: ఇంటింటికీ వెళ్లి చేపడుతున్న ఓటర్ల సర్వేను వేగవంతం చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి పి.మురళీకృష్ణ బూత్‌లెవెల్ అధికారులను ఆదేశించారు. రణస్థలం తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ సర్వేపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ జాబితాలో తొలగింపులు, సవరణలు, చేర్పుల జాబితాను పార్టీల ప్రతినిధులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా ఏమైన ఆక్షేపణలు ఉంటే తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం మాట్లాడుతూ.. ఇంటింటా ఓటర్ సర్వే కోసం బీఎల్‌వోలకు ఇచ్చిన మొబైల్‌లో యాప్ సరిగా పనిచేయడం లేదన్నారు. ఇప్పటికీ చాలా గ్రామాల్లో 30 శాతం కూడా సర్వే పూర్తి కాలేదన్నారు. దీనిపై ఎస్‌డీసీ మురళీకృష్ణ మాట్లాడుతూ.. అంతర్జాల సాంకేతిక సమస్యలతో కొన్నిచోట్ల పని చేయకపోతే ఫీల్డ్ రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. మరికొంతమంది నాయకులు మాట్లాడుతూ.. సీతారాంపురం, పైడిభీమవరంలో బూత్ లెవెల్ అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎస్‌డీసీ ఏ ఒక్క బీఎల్‌వో సక్రమంగా పనిచేయకపోయిన జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీడీపీ నాయకుడు డీజీఎం ఆనందరావు మాట్లాడుతూ.. ఒక కుటుంబానికి సంబంధించిన ఓట్లు రెండు చోట్ల ఉంటే ఏవిధంగా తొలగిస్తున్నారు, సంబంధిత ఓటరు అభిప్రాయం తీసుకుంటున్నారా? లేక పార్టీ ప్రతినిధులు చెప్పారని తొలగిస్తున్నారా అని అడిగారు. దీనికి సంబంధిత అధికారి బదులిస్తూ కచ్చితంగా ఓటర్ ఆమోదం మేరకు ఒక చోటు మాత్రమే ఓటు ఉంచుతామని స్పష్టం చేశారు. ఇంకా ఏమైన అభ్యంతరాలుంటే వచ్చే సమావేశంలో సరిచేస్తామన్నారు. ఇప్పటి వరకు జి.సిగడాం మండలంలో 48 శాతం, లావేరులో 33, రణస్థలంలో 36, ఎచ్చెర్లలో 35 శాతం సర్వే పూర్తియిందన్నారు. మొత్తంగా నియోజకవర్గం వ్యాప్తంగా 81,193 ఇళ్లకు గాను 2,35,741 ఓట్లు ఉండగా, 30,368 మంది ఓట్లు పరిశీలించినట్లు (37 శాతం) పేర్కొన్నారు. సమావేశంలో రణస్థలం, లావేరు, జి.సిగడాం, ఎచ్చెర్ల తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, దిలీప్ చక్రవర్తి, పప్పల వేణుగోపాల్, టి.సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, వివిధ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

ప్రజల ముంగిట్లో ప్రజారంజక పాలన

● ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
● పాతర్లపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


సూరంపేట గ్రామంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న కాంట్రాక్టర్ నాయుడు

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే స్వగ్రామం.. పాతర్లపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని సూరంపేట, వెంకటేశ్వర కాలనీలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ముగిసిన నేపథ్యంలో ప్రజలు భారీగా తరలివచ్చారు. ఇంటింటికీ రేషన్ కార్డు వారీగా సమకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాల్లో వచ్చిన మార్పులు గమనించాలని ప్రజలను కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, జగనన్న పాలవెల్లువ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, జగనన్న కాలనీలు, నూతన పాఠశాలలు, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, ఇంటింటికి కుళాయిల ఏర్పాటు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామన్నారు. సంక్షేమ పథకాన్నీ కొనసాగాలంటే మళ్లీ జగన్‌నే సీఎంగా గెలిపించాలన్నారు. నియోజకవర్గంలోని వంద గ్రామ సచివాలయాల్లో తనతోపాటు నడిచిన ప్రతి నాయకుడు, కార్యకర్త, పార్టీ శ్రేణులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, నాలుగు మండలాల నాయకులు మహంతి పెద రామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, రొక్కం బాలక్రిష్ణ, మీసాల సీతంనాయుడు, బూరాడ వెంకటరమణ, గొర్లె అప్పలనర్సునాయుడు, గొర్లె తిరుపతి నాయుడు, మీసాల శ్రీనివాసరావు, మహంతి చిన రామినాయుడు, మహిళా అధ్యక్షురాలు గురాన మానస, గ్రామనాయకులు మహంతయ్య, గొర్లె సీతారాం, లొలుగు కృష్ణ, జగ్గురోతు అప్పలనాయుడు, రామకృష్ణ, గొర్లె అసిరినాయుడు, గుడివాడ రామకృష్ణ, సూర్యనారాయణ, కాంట్రాక్టర్ నాయుడు, పితూరి సత్యం, కన్న, వలిరెడ్డి సూరిబాబు, వాళ్లె అప్పన్న, సత్యం, సన్యాసిరావు, సంతోష్, హరిష్, దత్తి గోవింద, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగించాలి


శ్యామలాపురం గేటు వద్ద పరిశీలిస్తున్న రఘురామ్, ఇంజినీరింగ్ అధికారులు

గార: వంశధార కుడి ప్రధాన కాలువలోని శివారు ప్రాంతాలకు సాగునీరు అందాలంటే గుర్రపు డెక్క తొలగించాలని రాష్ట్ర అగ్రిమిషన్ సభ్యుడు, ఎంపీపీ గొండు రఘురాం అన్నారు. మంగళవారం కుడి ప్రధాన కాలువ హిరమండలం గేటు నుంచి చింతాడ వరకు ఉన్న శ్యామలాపురం, వయాడెక్టు, స్కాట్‌పేట వంటి పలు గేట్లను ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. గుర్రపు డెక్క తొలగించేందుకు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్ నిధులు విడుదల చేయడంతో పనులు జరుగుతున్నాయన్నారు. మెయిన్ గేటు వద్ద పూడిక చేరిపోవడం వలన నీరు దిగువకు రావడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. దీనిపై చర్యలు వెంటనే తీసుకోవాలని అధికారులు సూచించారు. శివారు ప్రాంతాలకు సాగునీరు అందకపోతే వేలాది ఎకరాలు పంట నష్టపోయే అవకాశముందన్నారు. పరిశీలనలో ఈఈలు సీతారామరాజు, రామచంద్రారావు, మురళీ, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, కొయ్యాన నాగభూషణం, తమ్మిన అప్పలరాజు, శిమ్మ ధర్మరాజు, వమరవల్లి ఉదయభాస్కరరావు, పీస తిరుపతిరావు ఉన్నారు.

15న మెగా శాఖాహార సద్భావనా ర్యాలీ

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం ఫిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన మెగా శాఖాహార సద్భావనా ర్యాలీని నిర్వహించనున్నారు. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ మార్గ దర్శకత్వంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దగల అంబేడ్కర్ ఆడిటోరియం నుంచి ర్యాలీ ప్రారంభమవుతోందన్నారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం నుంచి స్పిరిట్యువల్ సొసైటీ సభ్యులు హాజరవుతున్నారన్నారు. ముఖ్యఅతిథులుగా సంత్ సదానంద గిరిమా హరాజ్, పీఎంసీ డైరెక్టర్లు జి.బాలకృష్ణ, సిద్దా నాగేశ్వరరావు, ఏఎస్పీ విఠలేశ్వరరావు పాల్గొంటారన్నారు.

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు


తూలుగు సబ్‌స్టేషన్‌కు తీసుకొచ్చిన ట్రాన్స్‌ఫార్మర్

గార: మండలంలోని చల్లపేట సబ్‌స్టేషన్‌లో ఇటీవల పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. దీంతో తూలుగు నుంచి ట్రాన్సుఫార్మర్‌ను తీసుకొచ్చి అమర్చారు. కొత్తగా వచ్చిన 5 కేవీ పవర్ ట్రాన్సుఫార్మర్‌ను తూలుగులో మంగళవారం అమర్చారు. దీనివలన తూలుగు పరిధిలోని వ్యవసాయ పంపుసెట్లకు నిరంతర విద్యుత్‌తో పాటు మండల కేంద్రానికి అంతరాయం లేకుండా ఉంటుందని ఈఈ ఎస్.బయ్యంనాయుడు తెలిపారు. కార్యక్రమంలో డీఈ బగ్గు రాంబాబు, ఏఈ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

చదువుపై దృష్టిపెట్టాలి


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జి.సిగడాం: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టిసారించాలని హెడ్‌కానిస్టేబుల్ పొగిరి శంకరరావు అన్నారు. మైనర్లు, మహిళలను వేధిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. స్థానిక మోడల్ పాఠశాలలో స్ఫూర్తి ఆధ్వర్యంలో విద్యార్థినులకు మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆన్‌లైన్ మోసాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మజ్జి ఈశ్వర్‌నాయుడు పాల్గొన్నారు.

దళారీ వ్యవస్థకు చెక్

● వైఎస్సార్‌సీపీ నాయకుడు రామ్‌మనోహర్ నాయుడు


బ్రోచర్లను అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. దళారుల మధ్య సామాన్య ప్రజలు మగ్గిపోయారన్నారు. ఇటువంటి తరుణంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి వాటన్నింటికి చెక్ పెట్టారన్నారు. శ్రీకాకుళంలోని 31, 32 డివిజన్‌లు, దమ్మలవీధి సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు శత శాతం పథకాలు అందించి సంక్షేమ రాజ్యాన్ని తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో సాగాలి

● కాలుష్య నివారణ బోర్డు చైర్మన్ సమీర్‌శర్మ


సచివాలయం సిబ్బందితో మాట్లాడుతున్న సమీర్ శర్మ

ఎచ్చెర్ల: ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో సాగాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ సమీర్ శర్మ అన్నారు. పొన్నాడ గ్రామానికి మంగళవారం విచ్చేసిన ఆయన ఇక్కడ సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ముందుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది విధులపై జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌ను అడిగి తెలుసుకున్నారు. సుస్థిర అభివృద్ధిలో భాగంగా మెడికల్ అండ్ హెల్త్, సోషల్ వెల్ఫేర్, విద్యాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమం తదితర ఎనిమిది అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఆరోగ్యానికి సంబంధించి పొన్నాడ పీహెచ్‌సీ సిబ్బందితో మాట్లాడారు. గర్భిణులకు అందిస్తున్న సేవలు, ప్రసవాలు, రక్తహీనత వైద్యం, కౌమార బాలికలకు కల్పిస్తున్న అవగాహనపై ఆరా తీశారు. డీఎంహెచ్‌వో మీనాక్షి, వైద్యసిబ్బంది వీటి గురించి వివరించారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి అక్కడ సిబ్బందితో మాట్లాడారు. మహిళా పోలీసు సిబ్బంది గ్రామాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయం ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శి బాస్కరరావుకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవీన్, డీఎంహెచ్‌వో బి. మీనాక్షి, పొన్నాడ వైద్యాధికారి ఎస్.శేషగిరి, ఎంపీడీవో రమాదేవి, ఈవోపీఆర్డీ ఈశ్వరమ్మ ఉన్నారు.

సమగ్ర భూసర్వేతో రైతులకు మేలు


సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేస్తున్న సర్వేయర్లు

లావేరు: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూముల సర్వేతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి అన్నారు. కేశవరాయునిపురం గ్రామంలో సమగ్ర భూముల సర్వే పూర్తి కావడంతో మంగళవారం సర్వేయర్లు రఘునాథ్, సతీష్ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతుల భూముల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేసే కార్యక్రమం సోమవారం చేపట్టారు. కార్యక్రమాన్ని తహసీల్దార్ దిలీప్‌చక్రవర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండకుంకాం, పెదలింగాలవలస, జీజీ వలస, నాగంపాలెం, వేణుగోపాలపురం, వెంకటరావుపేట, శీర్లపాలెం, సుభద్రాపురం, గోవిందపురం, భరిణికాం, సీహెచ్ అగ్రహారం, బుడతవలస, కేశవరాయునిపురం, లోపెంట, నీలాపురం, పోతయ్యవలస, రావివలస, శిగురుకొత్తపల్లి గ్రామాల్లో సమగ్ర భూముల సర్వే పూర్తయినట్టు పేర్కొన్నారు. సమగ్ర భూముల సర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేయడం, రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నట్టు చెప్పారు. సర్వేయర్లు రఘునాథరావు, సతీష్, వీఆర్వో టి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

13న మెగా రక్తదాన శిబిరం


శ్రీకాకుళం: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం: నగరంలోని పాతబస్టాండ్ కూడలి వద్ద ఉన్న శ్రీధర్మశాస్త్ర సన్నిధానం ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 13వ తేదీన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థల ప్రతినిధులు జి.ఇందిరాప్రసాద్, గుప్తా, వెంకటరమణ మూర్తి, జోగినాయుడు మంగళవారం తెలిపారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మెగా రక్తదాన శిబిరం అవశ్యకతను తెలియజేసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దేవిప్రసాద్, శేఖర్, సంతోష్, శంకర్, ఉమా, సంజీవరావు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా వంశీకృష్ణ ఎంపిక



గార: మండలంలోని కళింగపట్నం పంచాయతీ నగరాలపేటకు చెందిన మజ్జి వంశీకృష్ణ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఇంటర్ తర్వాత లాసెట్‌లో ఉత్తమ ర్యాంకుతో ఆంధ్రా యునివర్సిటీలో సీటు సాధించి కోర్సు పూర్తి చేశారు. తర్వాత జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలకు హాజరై విజయం సాధించారు. తండ్రి సూరిబాబు, తల్లి వెంకటలక్ష్మీలు సాధారణ కుటుంబానికి చెందిన వారు. వంశీకృష్ణ జడ్జిగా ఎంపిక కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఈశ్వరరావుకు డాక్టరేట్ ప్రదానం


అభినందిస్తున్న జగదీశ్వరరావు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో యోగా విభాగంలో సహాయ ఆచార్యునిగా పనిచేస్తున్న ఈశ్వరరావు డాక్టరేట్ సాధించారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ కె.ఆర్.రజని గైడ్‌గా యోగా వల్ల బహుళ ప్రయోజనాలు, మానసిక ఆరోగ్యం అనే అంశంలో పీహెచ్‌డీ చేశారు. ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఎస్ఎంపురం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరావు..ఈశ్వరరావును మంగళవారం అభినందించారు.

పోషకాహార కిట్ల పంపిణీ


పోషణ కిట్లను అందజేస్తున్న దృశ్యం

రణస్థలం: వైఎస్సార్ సంపూర్ణ పోషణతో బాలింతలకు, గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయి కుమార్ అన్నారు. వెల్పురాయి గ్రామ సచివాలయంలో అర్హులైన బాలింతలకు, గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిన్నారులకు గోరుముద్ద, పెద్దలకు సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి పెదరామినాయుడు, మైలపల్లి కామరాజు, గ్రామ నాయకులు కెల్ల రామకృష్ణ, గురాన ప్రసాద్, యలకల అయ్యప్పలనాయుడు, కెల్ల కృష్ణారావు, యందవ గోపి, గాడిపల్లి తవిటినాయుడు, మింది శ్రీనివాసరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

ఓటర్ల సర్వే పరిశీలన


నడిమివలసలో ఓటర్ల సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

జి.సిగడాం: గ్రామస్థాయిలో నియమించిన బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వో) తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని నియోజకవర్గ ఓట్ల నమోదు పరిశీలన అధికారి మురళీకృష్ణ, మండల అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారి పప్పల వేణుగోపాలరావు అన్నారు. నడిమివలసలోని 40, 41 పోలింగ్ కేంద్రాల పరిధిలో చేపడుతున్న ఓటర్ల సర్వే ప్రక్రియను మంగళవారం పరిశీలించారు. సర్వేను సక్రమంగా చేపట్టాలని బీఎల్‌వోలకు సూచించారు. కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు కూనిబిల్లి కోటేశ్వరరావు, నక్క ప్రసన్న, వీఆర్వో సీతయ్య ఉన్నారు.

గ్రామాల్లో భూసర్వే


సర్వేకు డ్రోన్ కెమెరాను సిద్ధం చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: నడిమివలస, సేతు భీమవరం గ్రామాల్లో డ్రోన్ కెమెరాతో మీ భూమి.. మా హామీ పథకం ద్వారా అధికారులు మంగళవారం సర్వే చేపట్టారు. నడిమివలసలో 1110 ఎకరాలు, సేతుభీమవరంలో 605 ఎకరాల భూ సర్వే చేసేందుకు కెమెరా ఏర్పాటు చేశారు. భూసర్వే డీటీ హనుంతురావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు, సర్పంచులు తొత్తడి రామారావు, బాలి రమేష్‌నాయుడు, బాలి అప్పలసూరి, సర్వేయర్ ఈశ్వరరావు, నాగేశ్వరరావు, వీఆర్వో సీతయ్య ఉన్నారు.

స్వయం సహాయ సంఘాలు బలోపేతం


మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ చిరంజీవి తదితరులు

ఎచ్చెర్ల క్యాంపస్: స్వయం సహాయ సంఘాలు బలోపేతం కావాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఫరీదుపేట గ్రామైఖ్య సంఘం కార్యవర్గం ఎంపికను మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను సంఘాలు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పొదుపు, అడిటింగ్, బ్యాంక్ అకౌంట్ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బెండు రామారావు, గొలివి రామకృష్ణ పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

జి.సిగడాం: ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలకు సంబంధించి సచివాయల సిబ్బంది, కార్యదర్శులు వీఆర్వోలు, వలంటీర్లు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీవో నిశ్చెల అన్నారు. స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగహన కల్పించాలన్నారు. గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వైద్యులు డాక్టర్ హరితాశ్రీ, ప్రతిష్ఠ శర్మలకు సూచించారు. ఎంఈఓ–2 ముళ్ల శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మి, ఉమామహేశ్వరి, కుమారి ఉన్నారు.